# నేడు జరుగు మహా ధర్నాను జయప్రదం చెయ్యండి




కొత్తగూడెం , ఎన్ 45 న్యూస్ , కొత్తగూడెం పట్టణంలో సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల ఆధ్వర్యంలో నేడు మహా ధర్నాను జయప్రదం చేయాలని  సింగరేణి ఓసి ,ట్రాన్స్పోర్ట్, సివిల్ ,పార్క్ వర్కర్స్, ప్లంబింగ్ వర్కర్స్ ,ఆర్ సి హెచ్ పి, కార్పొరేట్ , ఏరియా  సింగరేణి పని ప్రాంతాల వద్ద విస్తృత ప్రచారం నిర్వహిస్తున్న సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘ రాష్ట్ర నాయకులు భూక్య రమేష్  , యాకయ్య పిలుపునిచ్చారు .  ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘ జెఎసి నాయకులు తో పాటు వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి జీతాల పెంపుదల కోసం దశల వారి పోరాటాలు చేస్తున్నామని జీతాల పెంపుదల విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలు త్వరలోనే పెంచుతామని సింగరేణి సీ అండ్ ఎం డి బలరాం నాయక్ యూనియన్ నాయకులకు హామీ ఇచ్చిన సంగతిని మరిచారన్నారు.  ఇప్పటికైనా సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు జీతాలు పెంచే విధంగా మేడే సందర్భంగా ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం ప్రకటన చేయాలని వారు డిమాండ్ చేశారు . మేడేలోపు జీతాలు పెంచకపోతే తదనంతరం అన్ని యూనియన్ల తో కలుపుకొని జెఎసి ఆద్వర్యంలో పోరాటం ఉధృతంగా కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు అనిల్ రాజ్  ,రవి  ,ఉప్పెర్ల ప్రశాంత్ , గుగులోత్ సక్రాం , సంజీవ్ ,రాజేష్ , పద్మ , వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# గ్రామదేవతల ఆరాధన తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం

## –టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు





కొత్తగూడెం , ఎన్ 45 న్యూస్ ,-కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని లక్ష్మీదేవిపల్లి మండలంలో తెలగ రామవరం గ్రామపంచాయతీ హరిజనవాడలో నూతనంగా కొలువైన ముత్యాలమ్మ తల్లి, బొడ్రాయి లను టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలంత శుభిక్షంగా ఉండాలన్నారు. గ్రామ దేవతలను ఆరాధించడం మన తెలంగాణ ప్రజల సంస్కృతి సాంప్రదాయాలన్నారు. గ్రామ దేవతల ఆశీస్సులు ప్రజలకు ఎల్లకాలం ఉండాలన్నారు. ప్రతి ఏడాది ముత్యాలమ్మ తల్లి పండుగ నిర్వహిస్తూ సంస్కృతి, సంప్రదాయాలను కొనసాగించాలన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు నాగా సీతారాములును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఓబిసి కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు జయప్రకాష్,ఓబీసీ నాయకులు బొబ్బాల.వెంకట్ యాదవ్, ఉమ్మడి కారుకొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ యాసరపు నరసింహారావు, మాలోత్ బలరాం, మార్ల.శ్రీనివాస్,ఏనుగుల.వెంగలరావు,బండ.వెంకటేశ్వర్లు, కంకిపాటి.సతీష్, బొల్లం.రమేష్, విందారరావు వెంకటేశ్వర్లు, పోతురాజు.వెంకన్న, కండె.రాములు, సోషల్ మీడియా సాయిచంద్, స్థానిక నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు

# జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్ కలిసిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు.



బయ్యారం,ఎన్ 45 న్యూస్, బయ్యారం మండలానికి చెందిన నియోజకవర్గ యూత్ అధ్యక్షులు చెరుకుపల్లి నరేందర్,మండల యూత్ అధ్యక్షులు,మండ నాగరాజు కలిసి తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ లో నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ నీ రాజీవ్ గాంధీ విమానాశ్రయంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డితో కలిసి ఘన స్వాగతం పలికారు.అనంతరం మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కీసర గుట్టలో ప్రసిద్ధిగాంచిన శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయాన్ని ఉదయ్ భాను చిబ్,జక్కిడి శివ చరణ్ రెడ్డి దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# చలో హెడ్ ఆఫీస్ కు తరలి రావాలి–



ఇల్లందుఎన్ 45 న్యూస్, సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ సమావేశం, కొత్తపల్లి రఘు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు తాళ్లూరి కృష్ణ షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని సింగరేణిలో అనేక సమ్మెలు ధర్నాలు వినతి పత్రాలు అసెంబ్లీలో ప్రస్తావనలు జరిగిన ఈ రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచే విషయంలో కాలయాపన చేస్తుంది అన్నారు. మేడే కానుకగా రాష్ట్ర ముఖ్యమంత్రి సింగరేణిని చూస్తున్నా ఉపముఖ్యమంత్రి గారు కాంట్రాక్టు కార్మికులకు మేడే కానుకగా వేతనాలు పెంచే ప్రకటన చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పుడున్న కార్మికుల వేతనాలు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారి యొక్క వేతనాలు లేకపోవడం వలన వారి కుటుంబాల పోషణ ఇబ్బందిగా మారిందన్నారు తక్షణమే రేవంత్ రెడ్డి గారు ఎన్నికల ముందు వేతనాలు పెంచుతానని హామీ ఇచ్చారని 17 నెలలు గడిచిన వేతనాలు పెంచకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన చెందారు తక్షణమే జీతాలపై నిర్ణయం తీసుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మల్లెల వెంకటేశ్వర్లు వేముల గురునాథం పాల్గొన్నారు.